# స్టెయిగెన్బర్గర్‌తో చేతులు కలిపిన ఎంబీటీ

**హైదరాబాద్ :** ప్రముఖ విద్యా హాస్పిటాలిటీ సంస్థ అయిన ఎమ్‌బీటీ గ్రూపు, హోటల్, రిసార్ట్‌ల అతిపెద్ద జర్మన్ గొలుసు అయిన స్టెయిగెన్బర్గర్ హోటల్స్‌తో కలిసి భారత్‌లో వ్యాపారం నిర్వహించనున్నట్లు ప్రకటించింది. 'ఎమ్‌బీటీ-స్టెయిగెన్బర్గర్' బ్రాండు కింద హోటళ్ల నిర్వహణ, ఫ్రాంఛైజ్ చేసేందుకు ఉమ్మడి వెంచర్‌ను ప్రకటించినట్లు పేర్కొన్నారు. దీంట్లో స్టెయిగెన్బర్గర్ హోటళ్ళ ఏజీకి 49శాతం, ఎమ్‌బీటీ గ్రూపునకు 51శాతం భాగస్వామ్యం కలిగి వుంటుంది.

ఈ వెంచర్ నిర్వహణలో భాగంగా ఎమ్‌బీటీ గ్రూపు భారతదేశ వ్యాప్తంగా వ్యాపార అభివృద్ధి, హోటళ్ల నిర్వహణ, ఫ్రాంఛైజింగ్ చూసుకోగా, లగ్జరీ ప్రయాణికుల అంచనాలకు తగ్గట్టుగా అమలు చేయవలసిన అంతర్జాతీయ విక్రయాలు, మార్కెటింగ్ తదితర అన్ని స్టెయిగెన్బర్గర్ అందిస్తుందని జాయింట్ వెంచర్, ఎమ్‌బీటీ మేనేజింగ్ డైరెక్టర్ సోనికా మల్హోత్రా తెలిపారు. దేశవ్యాప్తంగా మా అతిథులకు మెరుగైన అనుభవాన్ని అందించేలా భారతీయ ఆతిథ్యం, ఆత్మీయత, జర్మన్ నైపుణ్యంతో కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు. దేశంలోని ఢిల్లీ, ముంబయి, చెన్నై, హైదరాబాద్, గోవా, కోల్‌కత్తా, పూణే, ఇండోర్ వంటి ప్రముఖ నగరాల్లో లగ్జరీ హోటళ్లను ప్రారంభించాలనుకుంటున్నామని వెల్లడించారు. అలాగే యాజమాన్య లేదా ఫ్రాంఛైజ్ కింద హోటళ్ల వార్షిక ఆదాయపు అంచనా దాదాపు 2000 కోట్ల ఉండేలా, 15 సంవత్సరాల్లో 20 హోటళ్లను ఇండియాలో ఏర్పాటు చేయటమే ఈ ఉమ్మడి వెంచర్ లక్ష్యం అని తెలిపారు.